# కరెంట్ అఫైర్స్

## జాతీయం

1. దేశంలో ఏటికి ఎదురీదుతున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎమ్ఎస్ఎమ్ఈ) అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను సూచించాల్సిందిగా ఆర్‌బీఐ ఎవరి నేతృత్వంలో 2019 జనవరిలో ఓ కమిటీని నియమించింది? (ఎమ్ఎస్ఎమ్ఈల ఆర్థిక సుస్థిరతను లక్షించి దీర్ఘకాలిక చర్యలు చేపట్టే క్రమంలో, తాకట్టు లేని రుణాల పరిమితిని ప్రస్తుతమున్న రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచాలని కమిటీ సిఫార్సు చేసింది. భారత తయారీ రంగంలో 45 శాతం, ఎగుమతుల్లో 40 శాతం వాటా చిన్న పరిశ్రమలదే. ఎమ్ఎస్ఎమ్ఈలకు బ్యాంకులు ఇస్తున్న అరకొర రుణాలకు, వాటి వాస్తవిక అవసరాలకు మధ్య రూ. 16 లక్షల కోట్ల మేర లోటు ఉన్నట్లు అంతర్జాతీయ ఫైనాన్స్ కార్పొరేషన్ ఐఎఫ్‌సీ వెల్లడించింది. దేశంలో ఆరుకోట్ల ముప్పై లక్షలకు పైగా ఎమ్ఎస్ఎమ్ఈలు ఉన్నాయి)

   1) ఎమ్ఎస్ఎమ్ఈల అభివృద్ధి కమిషనర్ రామ్‌మోహన్ మిశ్రా

   2) భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పంకజ్ గుప్తా

   3) సెబీ (SEBI) మాజీ ఛైర్మన్ యూకే సిన్హా

   4) ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనూప్ బగ్చి

2. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐఎఫ్ఎమ్), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (ఎన్ఐపీఎఫ్‌పీ) సంస్థలు వేర్వేరుగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం 1980 నుంచి 2010 మధ్య భారతీయులు విదేశాల్లో దాచిన నల్లధనం మొత్తం సుమారుగా ఎంత ఉన్నట్లు వెల్లడైంది?

   1) రూ. 10 లక్షల కోట్ల నుంచి రూ. 25 లక్షల కోట్లు

   2) రూ. 15 లక్షల కోట్ల నుంచి రూ. 24 లక్షల కోట్లు

   3) రూ. 20 లక్షల కోట్ల నుంచి రూ. 40 లక్షల కోట్లు

   4) రూ. 15 లక్షల కోట్ల నుంచి రూ. 34 లక్షల కోట్లు

3. అవయవ దానాన్ని ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రారంభించిన జాతీయ అవయవ మార్పిడి కార్యక్రమం కింద అత్యున్నత స్థాయిలో జాతీయ అవయవ, కణజాల మార్పిడి సంస్థను ఏ నగరంలో ఏర్పాటు చేశారు? (ప్రాంతీయ స్థాయిలో ఇలాంటి సంస్థలను చండీగఢ్, ముంబయి, చెన్నై, కోల్‌కతా, గువాహటిలో ఏర్పాటు చేశారు)

   1) దిల్లీ 2) కాన్పూర్ 3) విశాఖపట్నం 4) హైదరాబాద్

4. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) సభ్యుడిగా ఎన్నికైన భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షుడు ఎవరు? (ఐఓఏ అధ్యక్ష పదవితో పాటు ఐఓసీ సభ్యుడిగా ఎన్నికైన ఈయన ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించారు)

   1) రాజేష్ మల్హోత్రా 2) నరిందర్ బత్రా 3) అతుల్ శ్రీవాత్సవ 4) లలిత్ సూరి

**సమాధానాలు:** 1-3 2-4 3-1 4-2

## అంతర్జాతీయం

1. ప్రపంచంలోనే అతి ఎత్తయిన ఎవరెస్ట్ శిఖరంపై ఇటీవల ఏ సంస్థ అత్యాధునిక వాతావరణ కేంద్రాలను ఏర్పాటు చేసింది? (ఈ కేంద్రాలు ఎవరెస్ట్ ప్రాంతంలో వాతావరణం ఎలా ఉందన్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తాయి).

   1) ప్రపంచ వాతావరణ సంస్థ 2) నేషనల్ జియోగ్రఫిక్ సొసైటీ

   3) అమెరికా అంతరిక్ష సంస్థ నాసా 4) భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో



R-29-7-19

**2.** 2050ని ప్రపంచ జనాభాకు టైమ్ బాంబ్‌గా ఇటీవల ఎవరు అభివర్ణించారు? (2050 నాటికి జనాభా పెరుగుదలలో తిరోగమనం, వృద్ధ జనాభా పెరగడం అనేవి ప్రధాన సమస్యలుగా మారతాయని ఈయన పేర్కొన్నారు. ప్రపంచ జనాభా 1950లో 255 కోట్లు, ప్రస్తుతం 771 కోట్లు ఉందని 2050 నాటికి 934 కోట్లకు చేరుకోవచ్చని 'వరల్డ్ ఆఫ్ ఇంజినీరింగ్' అనే సంస్థ వేసిన అంచనాను ఈయన ట్వీట్ చేస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు).

1) పరిశోధనా సంస్థలు టెస్లా, స్పేస్ ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్

2) ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు, సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్

3) అమెజాన్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ జెఫ్ బెజోస్

4) ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్

**3.** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి 2019 జూన్ 25న భూమికి క్షేమంగా చేరుకున్న వ్యోమగామి ఎవరు?

1) నాసా వ్యోమగామి అన్నే మెక్ క్లయిన్

2) రష్యన్ వ్యోమగామి ఒలెగ్ కొనోనెన్కో

3) కెనడియన్ స్పేస్ ఏజెన్సీ వ్యోమగామి సెయింట్ జాక్వస్

4) పై ముగ్గురు

**4.** ఐక్యరాజ్య సమితిలో ప్రస్తుత భారత శాశ్వత రాయబారి ఎవరు?

1) హర్దీప్‌సింగ్ పురి 2) వీకే నంబియార్ 3) సయ్యద్ అక్బరుద్దీన్ 4) కమలేష్ శర్మ

**5.** 2019 సంవత్సరానికి గాను జీ-20 దేశాల అధ్యక్ష పదవిని ఏ దేశం నిర్వహిస్తోంది? (ఐరోపా సమాఖ్య - ఈయూ, మరో 19 ప్రముఖ దేశాలతో ఏర్పడిన జీ-20లో అభివృద్ధి చెందిన దేశాలు, వర్ధమాన దేశాలు ఉన్నాయి. జీ-20లో భారత్ కూడా సభ్యత్వం కలిగి ఉంది. 1997-98లో ఆసియా దేశాల్లో నెలకొన్న ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ఏర్పడిన ఆర్థికమంత్రుల వేదిక 1999 నుంచి దేశాల అధిపతుల వేదికగా మారింది. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం అనంతరం ఈ వేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక అప్పటి నుంచి జీ-20 దేశాల నాయకులు ఏడాదికి ఒకసారి, ఆర్థికమంత్రులు, కేంద్రబ్యాంకుల గవర్నర్లు ఏడాదికి రెండుసార్లు సమావేశమవుతున్నారు.

1) ఇటలీ 2) చైనా 3) రష్యా 4) జపాన్

**సమాధానాలు:** 1-2 2-1 3-4 4-3 5-4

## రాష్ట్రీయం

**1.** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సలహాదారుగా ఎవరు నియమితులయ్యారు? (క్యాబినెట్ ర్యాంకు హోదాలో ఈయన మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. సీఎం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న 'నవరత్నాలు' కార్యక్రమం అమలు, పర్యవేక్షణ కమిటీకి ఈయన వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు).

1) విజయసాయి రెడ్డి 2) ఎం.శ్యామూల్ 3) జీవీడీ కృష్ణమోహన్ 4) తలశిల రఘురామ్

**2.** తెలంగాణలోని ఏ జిల్లాలో అత్యధికంగా క్షయ కేసులు నమోదవుతున్నాయి?

1) హైదరాబాద్ 2) ఖమ్మం 3) మేడ్చల్ 4) రంగారెడ్డి

**3.** స్వచ్ఛ మహోత్సవ్ - 2019 పోటీల్లో ఎన్ని అవార్డులు సాధించి తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది? (మరుగుదొడ్ల వినియోగం, ఆకర్షణీయమైన రీతిలో వాటి నిర్మాణం, పరిశుభ్రత వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ పలు రాష్ట్రాలు, జిల్లాలు, సంస్థలు వ్యక్తిగత విభాగంలో అవార్డులు ప్రకటించింది)

1) మూడు 2) అయిదు 3) ఏడు 4) తొమ్మిది

**4.** ఆంధ్రప్రదేశ్‌లో ఏ తేదీని రాష్ట్ర ప్రభుత్వం రైతు దినోత్సవంగా ప్రకటించింది? (ఇది మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి)

1) జులై 5 2) జులై 6 3) జులై 7 4) జులై 8

**5.** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా 2019 జూన్ 22న ఎవరు ప్రమాణ స్వీకారం చేశారు? (వీరు తెలంగాణ హైకోర్టుకు రెండో ప్రధాన న్యాయమూర్తి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును విభజిస్తూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 2018 డిసెంబరులో ఉత్తర్వులు జారీచేయగా, ఈ ఏడాది జనవరి 1 నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులుగా విడిపోయాయి. తెలంగాణ హైకోర్టు తొలి సీజేగా జస్టిస్ తొట్టతిల్ బి.రాధాకృష్ణన్ వ్యవహరించారు)

1) జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్ 2) జస్టిస్ పీవీ సంజయ్ కుమార్

3) జస్టిస్ షమీన్ అక్తర్ 4) జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి

**సమాధానాలు:** 1-2 2-1 3-2 4-4 5-1

## ఇతరాలు

**1.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) ఆసియా స్నూకర్ ఛాంపియన్‌షిప్ - 2019 టైటిల్‌ను భారత ప్రఖ్యాత క్యూయిస్ట్ పంకజ్ అడ్వాణీ గెలుచుకున్నాడు. ఈ విజయంతో పంకజ్ స్నూకర్‌లోనూ కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తిచేశాడు. పంకజ్ గతంలోనే బిలియర్డ్స్ విభాగంలో ఈ ఫీట్ సాధించాడు.

బి) తాజాగా ఖతార్ రాజధాని దోహాలో జరిగిన 35వ ఆసియా స్నూకర్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో పంకజ్ 6-3 తేడాతో ధనావత్ తిరపోంగ్ ఫైబూన్ (థాయ్‌లాండ్)పై నెగ్గాడు.

సి) 18 ఏళ్ల వయసులోనే పంకజ్ ఐబీఎస్ఎఫ్ వరల్డ్ స్నూకర్ ఛాంపియన్‌షిప్ సాధించగా ఆ తర్వాత 6-రెడ్ (షార్ట్ ఫార్మాట్), 15-రెడ్ (లాంగ్ ఫార్మాట్) స్నూకర్ టైటిల్స్‌ను కూడా దక్కించుకున్నాడు.

డి) ఈ విజయంతో అన్ని ఫార్మాట్లలోనూ ఆసియా, వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ టైటిళ్లను అందుకున్న ఏకైక క్యూయిస్ట్‌గా పంకజ్ రికార్డు సృష్టించాడు.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**2.** 2019 జూన్ 7 నుంచి జులై 7 వరకు ఫ్రాన్స్‌లో నిర్వహించిన 8వ మహిళల ఫుట్‌బాల్ ప్రపంచకప్ టోర్నీ విజేతగా ఏ జట్టు నిలిచింది? ('డేర్ టు షైన్' అనే థీమ్‌తో నిర్వహించిన ఈ టోర్నీలో మొత్తం 24 జట్లు పోటీపడ్డాయి. టోర్నీ రన్నరప్‌గా నెదర్లాండ్స్ నిలిచింది. 2019 ట్రోఫీ నెగ్గిన ఈ జట్టే 2015లోనూ విజేతగా నిలిచింది)

1) అమెరికా 2) ఫ్రాన్స్ 3) స్వీడన్ 4) ఇంగ్లండ్

**3.** క్రికెట్ ప్రపంచకప్ చరిత్రలో హ్యాట్రిక్‌లు సాధించిన భారత బౌలర్లు ఎవరు? (2019 వరకు మొత్తం 12 ప్రపంచ కప్ టోర్నీలు జరగ్గా మొత్తం 11 హ్యాట్రిక్‌లు నమోదయ్యాయి. 10 మంది బౌలర్లు ఈ ఘనత సాధించారు. శ్రీలంకకు చెందిన లసిత్ మలింగ రెండుసార్లు ఈ ఫీట్ నమోదు చేశాడు. 1975లో మొదటి ప్రపంచకప్ టోర్నీ జరిగినప్పటికీ తొలి హ్యాట్రిక్ మాత్రం 1987లో భారత్‌కు చెందిన చేతన్ శర్మ న్యూజిలాండ్‌పై నమోదు చేశాడు)

ఎ) చేతన్ శర్మ, 1987 బి) జవగళ్ శ్రీనాథ్, 1999

సి) అనిల్ కుంబ్లే, 2007 డి) మహ్మద్ షమీ, 2019

1) ఎ, బి, డి మాత్రమే 2) ఎ, సి, డి మాత్రమే 3) ఎ, డి మాత్రమే 4) నలుగురూ

**4.** పదవులు - అధిపతులకు సంబంధించి సరైనవి ఏవి?

ఎ) టాటా సన్స్ ఛైర్మన్ i) సంజీవ్ పురి

బి) ఐటీసీ సీఎండీ ii) ఎన్.చంద్రశేఖరన్

సి) పేటీఎమ్ సీఈఓ iii) టీవీ నరేంద్రన్

డి) టాటా స్టీల్ గ్లోబల్ సీఈఓ iv) విజయ్ శేఖర్ శర్మ

1) ఎ-i, బి-ii, సి-iii, డి-iv 2) ఎ-iv, బి-iii, సి-ii, డి-i,

3) ఎ-ii, బి-i, సి-iv, డి-iii 4) ఎ-ii, బి-i, సి-iii, డి-iv

**సమాధానాలు:** 1-4 2-1 3-3 4-3

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**